www.vishalabharati.com
epaper:vishalabharati.com
సోమవారం, 13.05.2024
హైదరాబాద్
సంపుటి: 2, సంచిక: 212

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

# నేడు నాలుగో విడత పోలింగ్



## 96 లోక్‌సభ స్థానాల్లో సోమవారం ఓటింగ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా నాలుగో విడత పోలింగ్‌కు రంగం సిద్ధమైంది. ఇందుకోసం ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. నాలుగో విడతలో 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలోని 96 లోక్‌సభ స్థానాల్లో సోమవారం ఓటింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్‌లో 25, తెలంగాణలో 17, ఉత్తర్‌ప్రదేశ్‌లో 13, మహారాష్ట్రలో 11, మధ్యప్రదేశ్, బంగాల్‌లో 8 చొప్పున, బిహార్‌లో 5, ఒడిశా, ఝార్ఖండ్‌లో 4 చొప్పున, జమ్ముకశ్మీర్‌లో ఒక లోక్‌సభ నియోజకవర్గంలో పోలింగ్ జరగనుంది. ఒడిశాలో 147 అసెంబ్లీ నియోజకవర్గాలకు నాలుగువిడతల్లో ఓటింగ్ జరగనుంది. ఈ నెల 13న జరిగే తొలివిడతలో ఒడిశాలో 28 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది.మహారాష్ట్రలో సోమవారం పోలింగ్ జరిగే 11 స్థానాల బరిలో మొత్తం 298 మంది అభ్యర్థులు ఉన్నారు. కేంద్ర మంత్రి రావుసాహెబ్ దాన్వే జల్నా నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. NCPSPకి చెందిన నటుడు అమోల్ కోల్హే శిరూర్ నుంచి పోటీలో ఉన్నారు. మహారాష్ట్రలో ఈ దఫా ఎన్నికల్లో 2.28 కోట్ల కంటే ఎక్కువ మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం 23,284 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. దేశంలో ఉత్తర్‌ప్రదేశ్ తర్వాత అత్యధిక లోక్‌సభ స్థానాలున్న రాష్ట్రం మహారాష్ట్ర. అక్కడ మొత్తం 48 లోక్‌సభ స్థానాలున్నాయి. ఇప్పటికే తొలి మూడు విడతల్లో 24 స్థానాలకు పోలింగ్ పూర్తయ్యింది.

నాలుగో విడతలో భాగంగా బిహార్‌లో దర్భంగా, ఉజియార్‌పుర్, సమస్తిపుర్, బెగూసరాయ్, ముంగేర్ నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. 55 మంది అభ్యర్థులు ఈ దఫా ఎన్నికల బరిలో ఉండగా వారిలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు. బిహార్‌లో అత్యంత కీలక నియోజకవర్గాల్లో ఒకటైన బెగూసరాయ్ నుంచి కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బెగుసరాయ్‌ను బిహార్ మినీ మాస్కోగా పిలుస్తారు. ఇక్కడ భూమిహార్ వర్గీయుల ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది. 86 శాతం హిందూ జనాభా కలిగిన బెగూసరాయ్ ఎన్డీయేకు కంచుకోటగా ఉంది. అందుకే గిరిరాజ్ సింగ్ ఈసారి కూడా విజయంపై ధీమాతో ఉన్నారు. బిహార్‌లో ఎన్నికల బరిలో ఉన్న మరో ప్రముఖ వ్యక్తి కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి నిత్యానంద రాయ్. ఆయన ఉజియార్‌పుర్ నుంచి పోటీలో చేస్తున్నారు. బంగాల్‌లో 8 స్థానాల్లో సోమవారం పోలింగ్ జరగనుంది. 75 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ముర్షిదాబాద్ జిల్లాలోని బహరంపుర్ లోక్‌సభ స్థానం అందరిదృష్టిని ఆకర్షిస్తోంది. లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత అధీర్ రంజన్ చౌధరి 1999 నుంచి బహరంపుర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈసారి అధీర్ రంజన్‌కు పోటీగా మాజీ క్రికెటర్ యూసఫ్ పఠాన్‌ను టీఎంసీ బరిలోకి దింపింది. గుజరాత్‌కు చెందిన యూసఫ్ పఠాన్ అన్ని రకాల క్రికెట్ ఫార్మాట్ల నుంచి 2021లోనే రిటైరయ్యారు. బహరంపుర్‌లో ఐదు సార్లు ఎంపీగా నెగ్గిన అధీర్ ఈసారి వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు. నిరుద్యోగం, కార్మికుల వలసలు ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. బీజేపీ నుంచి నిర్మల్ చంద్ర సాహ పోటీ చేస్తున్నారు. ప్రముఖ వైద్యుడిగా ఆయనకు పేరుంది

# నిర్భయంగా ఓటేయండి

- పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేశాం
- సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోం
- 173 చోట్ల అంతర్ జిల్లా చెక్ పోస్టులు :డీజీపీ రవి గుప్తా

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



తెలంగాణలో ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కు ను వినిగించుకోవాలి డీజీపీ రవి గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేశామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు 73,414 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 500 తెలంగాణ స్పెషల్ ఫోర్స్ విభాగాలు సహా.. 164 సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌తో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వివరాలను వెల్లడించారు. అలాగే 7వేల మంది ఇతర రాష్ట్రాల హోంగార్డులతో బందోబస్తు నిర్వహి స్తున్నా మని, 89 ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్‌పోస్టులు, 173 అంతర్ జిల్లా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రూ.186కోట్ల విలువ చేసే మద్యం, డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని, తనిఖీలకు సంబంధించి 8,863 కేసులు నమోదు చేశామన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో కేంద్ర బలాలతో భద్రత ఏర్పాటు చేసాం. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియా కోసం ప్రత్యేక సైబర్ సెక్యూరిటీ వింగ్ ఏర్పాటు చేశాం. రాష్ట్ర సరిహద్దుల్లో పారామెలిటీ బలగాలతో ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు డీజీపీ తెలిపారు.



# టీఎంసీవి ఓటు బ్యాంక్ రాజకీయాలు

- సందేశ్ ఖాళీ నిందితులను కాపాడుతున్నారు
- టీఎంసీకి ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు
- ప్రధాని నరేంద్ర మోడీ

వివరాలు 2లో

# చలో ఆంధ్ర..!

- ఓటు వేసేందుకు ఏపీకి జనం
- తెలంగాణ, కర్ణాటక,తమిళనాడు నుంచి బారులు
- ఓటర్లకు బస్సులు పెట్టిన అభ్యర్థులు
- మధ్యాహ్న భోజనం, మందు, నగదు పంపిణీ



**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:**

ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్సభ ఎన్నికలు ఒకే రోజు జరగనున్నాయి. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో నివసించే తెలుగు వారు ఓట్లు వేయడానికి సొంతరాష్ట్రానికి వెళ్తారు. విదేశాల నుంచి కూడా చాలా మంది ఆంధ్రప్రదేశ్ కు ఓటు వేసేందుకు వచ్చారు. ఇతర ప్రాంతాల నుంచి ఇప్పటికే వేలాది మంది ఆంధ్రప్రదేశ్ లోని స్వగ్రామాలకు చేరుకున్నారు. ఇక భారత్ ఐటీ హబ్‌గా ఉన్న బెంగళూరు వందల వేల మంది ప్రవాసులకు నిలయంగా ఉంది. బెంగళూరులోని తెలుగు ప్రజలు చాలా ఏళ్లుగా ఉన్న తమ సొంత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి మరీ ఓటు వేశారు. అసెంబ్లీ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు, కార్పొరేషన్ ఎన్నికలు,

మిగతా 2లో



# రాష్ట్రంలో నాలుగు రోజులు వర్షాలు

- ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్
- గంటలకు 30- 40 కిలోమీటర్ల వేగంతో గాలులు
- హైదరాబాద్ వాతావరణశాఖ హెచ్చరికలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

పార్లమెంట్ నాలుగో విడుత ఎన్నికలు తెలంగాణవ్యాప్తంగా జరుగనున్నాయి. కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి సైతం ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ ఏర్పాట్లు చేసింది. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో రాగల నాలుగు రోజులు తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతోకూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి,

మిగతా 2లో




# వివాదంలో రేవంత్

## ప్రచార గడువు ముగిసినా
## ఇండియా కూటమి జెర్సీ ధరించిన సీఎం

**విశాలభారతీ,స్టేట్ బ్యూరో:**

సీఎం రేవంత్ రెడ్డి మరో వివాదంలో చిక్కుకున్నారు. ప్రచారగడువు ముగిసినా ఇండియా కూటమికి సంబంధించిన జెర్సీ ధరించడంతో ఆయన మీద విమర్శలు వస్తున్నాయి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులతో కలిసి ఫుట్‌బాల్ ఆడిన రేవంత్ రెడ్డి ఇండియా కూటమి పేరుతో ఉన్న జెర్సీ వేసుకున్నాడు. ఇండియా పేరుతో జెర్సీ వేసుకోవడంపై రేవంత్ రెడ్డి ఏమైన ఇండియా టీంలో ప్లేయర్ గా ఆడాడా? ఇలా ఇండియా కూటమి పేరుతో ప్రచారం చేస్తూన్న ఈసీ పట్టించుకోవట్లేదని నెటిజన్లు విమర్శిస్తున్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్

సోమవారం,
13.05.2024
హైదరాబాద్




## ఘనంగా మదర్స్ డే వేడుకలు

**హైదరాబాద్,విశాలభారతి:** మదర్స్ డే ను పురస్కరించుకొని అంగన్వాడీ టీచర్ గా ఎంతో సేవలందించిన అనిత ను అఖిల భారత ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఘనంగా సన్మానించి మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మదర్స్ డే సందర్భంగా వివరించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రియ, మహేష్, వైష్ణవి, సంయుక్త, అరుణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు



## డ్రగ్స్ రహిత ఏపీ కోసం

- **అవినీతి,ఫ్యాక్షన్ లేని సమాజంకై చంద్రబాబును బలపరచండి.**
- **కూటమి చేయూత ఇవ్వండి**
- **ఏపీ సీబీఎన్ కు ఓటు వేయాలి**
- **ఓటర్స్ కు ఓయూలో పొర్లు దండలతో విజ్ఞప్తి**

**సికింద్రాబాద్, విశాలభారతి:** డ్రగ్స్ రహిత ఏపీ కై అవినీతి రహిత సమాజం కోసం హుందాగా , బాధ్యతగా భరోసా తో ఉండే సూపరి పాలనకు కేరఫ్ అయిన నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఓయు పరిశోధన విద్యార్థి తలారి శ్రీనివాసరావు కోరారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎదుట ఆదివారం సీబీఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్ & స్కూల్ ఆఫ్ సీబీఎన్ సంయుక్త ఆధ్వర్యంలో" చంద్రబాబు నాయుడు ను గెలిపించాలని పొర్లు దండలు పెట్టి" సాష్టాంగ నమస్కారంలతో ఆంధ్రప్రదేశ్ ఓటర్స్ ను వేడుకున్నారు. అభివృద్ధి సంక్షేమం , సామాజిక న్యాయం కోసం పాటుపడే సీబీఎన్ కు ఓటేసి ప్రజాస్వామ్యని గెలిపించాలని కోరారు.రాష్ట్ర ఆర్థిక ప్రగతికి అనునిత్యం శ్రమించే స్వర్ణాంధ్ర స్వాప్నికుడు అని ,అయినను గెలిపించి ఏపీని తిరిగి ప్రగతి మార్గంలో ముందుకు తీసుకు వెళ్ళ గల దిట్ట అన్నారు. అయిన ప్రజాస్వామిక విలువలకు నిలువెత్తు నిదర్శనం అని ఆయన ద్వారా సురక్షితంగా ఉంటుందన్నారు.విద్యా,వైద్యం , ఉపాధి నాణ్యత ప్రమాణాలు గల జీవితం ఇవ్వాలంటే సుదూర దృష్టి తో ఆలోచించే బాబు కె సాధ్యం అన్నారు.న్యాయం , ధర్మం , అవినీతి రహిత పాలన ఆకాంక్షించే వారు సీబీఎన్ తోనే ధర్మ పరిరక్షణ అన్నారు. వేగవంతమైన పాలన ,వ్యవసాయ అభివృద్ధి , పారిశ్రామికిరణ కు అయిన స్పూర్తి ప్రదాత అంటూ కొనియాడారు. ఉపాధి అవకాశాలు మెరుగు పడాలంటే డ్రగ్స్ , మద్యం మాఫియా ను అంతమోదించంటే ఓటర్లు కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్క రోజు ప్రలోభాలకు గురికాకుండా సామాజిక న్యాయనికి కేరఫ్ అయిన తెదేపా ను బలపరిచి ఆంధ్రప్రదేశ్ ను దేశంలో ముందువరుసలో ఉంచగల ఓర్పు ,నేర్పు , సహనం , ధీశాలి బాబే అన్నారు. కార్యక్రమంలో సతీష్ గౌడ్ , గోపీ , రాము , గోపీ పాల్గొన్నారు.

## నేడే ఎన్నికల పోలింగ్ కేంద్రాలకు తరలిన సామగ్రి

### సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో 220 బూతులు, 102 భవనాల్లో, 2 లక్షల 66 ,816 ఓటర్స్

**సికింద్రాబాద్ , విశాలభారతి:**

నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో (08) , సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ (70) , ఎన్నికల నిర్వహణ కోసం ముగ్గురు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్స్ (ఎ ఆర్) , ఎస్. ఎల్లారెడ్డి , సుభాష్ రావు , పాండు నాయక్ తో పాటుగా సికింద్రాబాద్ సెక్షన్ ఇంచార్జ్ కె.భుజంధర్ బాబు ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఓయూలో ఉన్న డి ఆర్ సి కేంద్రం నుండి పోలీసు బందోబస్తు మధ్య ఆదివారం సాయంత్రం వరకు ఎన్నికల సామగ్రి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నాయి.



#### పూర్తి స్థాయిలో వివరాలు

220 పోలింగ్ స్టేషన్స్ ను 102 భవనాల్లో ఏర్పాటు చేశారు.20 రూట్స్ లాలో మొత్తం 2 లక్షల 66 వేల 816 మంది ఓటర్స్ తమ ఓటు హక్కును వినియోగించు కొనున్నారు. ఒకొక్క బూత్ కు 10 మంది వివిధ స్థాయి ఆఫీసర్స్ ,సిబ్బంది తో మొత్తం 2000 వేల మంది ఉద్యోగులు ఈ ఎన్నికల విధుల్లో పాల్గొన్నారు. వీరితో పాటుగా ఒకొక్క బూత్ వద్ద 7 మంది పోలీసు సిబ్బంది పహారాతో పర్యవేక్షణ చేస్తున్నారు. 220 EVM లు , 3, 660 బ్యాలెట్ యూనిట్స్ , ఇప్పటికే తరలించారు. PWD ఓటర్స్ కోసం బూత్ ల వద్ద ర్యాంపు లు , విల్ ఛైర్స్ సౌకర్యాలు కల్పించారు వీరి కోసం 136 మంది వాలంటీర్స్ విధుల్లో పాలుపంచుకొనున్నారు. ఇప్పటికే 85 సంవత్సరాలకు పైబడిన వృద్ధులు ఇంటి వద్ద నుండే ఓటు హక్కును వినియోగించుకున్నారు.

#### సికింద్రాబాద్ పరిధిలో 7 అసెంబ్లీలో పూర్తి వివరాలు.

సికింద్రాబాద్ లోక్ సభ పరిధిలో మొత్తం ఏడు నియోజకవర్గాలు ఉండగా వాటిలో సికింద్రాబాద్, అంబర్ పెట్, ముషీరాబాద్, సనత్ నగర్, ఖైరతాబాద్, నాంపల్లి, జూబ్లీహిల్స్ ఉన్నాయి. మొత్తం 45 అభ్యర్థులు బరిలో ఉన్నారు.

ఏడు నియోజకవర్గాల్లో ఓటర్స్ పూర్తి స్థాయిలో వివరాలు.

పురుషులు: 10,86,875
మహిళలు: 10,33,396
ఇతరులు: 130
సర్వీస్ ఓటర్లు: 149
మొత్తం ఓటర్లు: 21,20, 550
మొత్తం పోలింగ్ స్టేషన్లు: 1810

బీజేపీ నుండి కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, సిట్టింగ్ ఎంపీ కిషన్ రెడ్డి,
కాంగ్రెస్ నుండి ఖైరతాబాద్ సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్, BRS నుండి సికింద్రాబాద్ సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మారావు పోటీపడుతున్నారు.
2019 లో బీజేపీ నుండి కిషన్ రెడ్డి విజయం గెలుపొందిన విషయం తెలిసిందే.

## టీఎంసీవి ఓటు బ్యాంక్ రాజకీయాలు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

తృణముల్ కాంగ్రెస్ పార్టీ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. సందేశ్ ఖాలీ నిందితులను తొలుత పోలీసులు రక్షించాలని చూశారని, ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్సే నేరుగా రంగంలోకి దిగిందని దుయ్యబట్టారు. సందేశ్ఖాలీలో సోదరీమణులను తృణమూల్ కాంగ్రెస్ గూండాలు బెదిరిస్తున్నారని ఆరోపించారు. తృణమూల్ కాంగ్రెస్కు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు.

#### మోడీకి ఊహించని గిఫ్ట్

పశ్చిమ బెంగాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీకి ఊహించని బహుమానం అందింది. మాతృ దినోత్సవం రోజున మోదీ మాతృమూర్తి దివంగత హీరాబెన్ చిత్రాన్ని ఆ పార్టీ అభిమానులు ఆయనకు అందించారు. దీనిపట్ల సంతోషం వ్యక్తం చేస్తూ.. ప్రధాని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. పశ్చిమ బెంగాల్లోని హుగ్లీలో ఈ అరుదైన సన్నివేశం ఆదివారం చోటు చేసుకుంది. ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ మాట్లాడుతుండగా.. ఇద్దరు వ్యక్తులు తన తల్లితో ఉన్న కళాఖండాలను ప్రదర్శించారు. దీంతో ప్రసంగాన్ని మధ్యలోనే ఆపేసిన మోదీ.. ఆ చిత్రాలను ఎస్పీజీ సిబ్బందికి అందించాలని సూచించారు. అలాగే, ఆ చిత్రపటం వెనుక వారివారి చిరునామాలు కూడా రాయాలని సూచించారు. వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయాల్సి ఉందన్నారు. పాశ్చాత్య దేశాల్లో మదర్స్ డేను ప్రత్యేకంగా నిర్వహించుకుంటారని, మన దేశంలో తల్లిని నిత్యం దేవతలా కొలుస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## టీఎంసీవి ఓటు బ్యాంక్ రాజకీయాలు

- సందేశ్ ఖాళీ నిందితులను కాపాడుతున్నారు
- టీఎంసీకి ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు
- ప్రధాని నరేంద్ర మోడీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

తృణముల్ కాంగ్రెస్ పార్టీ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. సందేశ్ ఖాలీ నిందితులను తొలుత పోలీసులు రక్షించాలని చూశారని, ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్సే నేరుగా రంగంలోకి దిగిందని దుయ్యబట్టారు. సందేశ్ఖాలీలో సోదరీమణులను తృణమూల్ కాంగ్రెస్ గూండాలు బెదిరిస్తున్నారని ఆరోపించారు. తృణమూల్ కాంగ్రెస్కు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు.

#### మోడీకి ఊహించని గిఫ్ట్

పశ్చిమ బెంగాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీకి ఊహించని బహుమానం అందింది. మాతృ దినోత్సవం రోజున మోదీ మాతృమూర్తి దివంగత హీరాబెన్ చిత్రాన్ని ఆ పార్టీ అభిమానులు ఆయనకు అందించారు. దీనిపట్ల సంతోషం వ్యక్తం చేస్తూ.. ప్రధాని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. పశ్చిమ బెంగాల్లోని హుగ్లీలో ఈ అరుదైన సన్నివేశం ఆదివారం చోటుచేసుకుంది. ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ మాట్లాడుతుండగా.. ఇద్దరు వ్యక్తులు తన తల్లితో ఉన్న కళాఖండాలను ప్రదర్శించారు. దీంతో ప్రసంగాన్ని మధ్యలోనే ఆపేసిన మోదీ.. ఆ చిత్రాలను ఎస్పీజీ సిబ్బందికి అందించాలని సూచించారు. అలాగే, ఆ చిత్రపటం వెనుక వారివారి చిరునామాలు కూడా రాయాలని సూచించారు. వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయాల్సి ఉందన్నారు. పాశ్చాత్య దేశాల్లో మదర్స్ డేను ప్రత్యేకంగా నిర్వహించుకుంటారని, మన దేశంలో తల్లిని నిత్యం దేవతలా కొలుస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.




## ఇండియా కూటమి అధికారంలోకి వస్తే 10 గ్యారంటీలు

### అమలు చేస్తామని ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీ

**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**

కేంద్రంలో ప్రతిపక్ష ఇండియా కూటమి అధికారంలోకి వస్తే 10 గ్యారంటీలు అమలు చేస్తామని ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. ఆదివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచిత కరెంట్ దేశవ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. పొరుగు దేశం చైనా ఆక్రమించిన భారత సరిహద్దు ప్రాంతానికి విముక్తి కలిగిస్తామని చెప్పారు.అయితే ఈ 10 గ్యాంరటీలపై ఇండియా కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాలతో తాను చర్చించలేదని ఈ సందర్భంగా కేజ్రీవాల్ తెలిపారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ఈ గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. తాను జైలు నుంచి విడుదల కావడం ఆలస్యమైందని.. ఇప్పటికే పలు దశల పోలింగ్ జరిగి పోయిందని ఆయన విచారం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగా విద్యుత్ కోతలు లేకుండా నిరంతర విద్యుత్ అందిస్తాం. అలాగే 200 యూనిట్ల వరకు విద్యుత్ను ఉచితంగా ఇస్తాం.



2. ప్రైవేటు పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా మరింత మెరుగైన విద్య అందిస్తాం.
3. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తాం.
4. చైనా ఆధీనంలో ఉన్న భారత భూభాగాన్ని విముక్తి చేస్తాం. అందుకోసం ఆర్మీకి పూర్తి స్వేచ్ఛనిస్తాం.
5. మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తాం.
6. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తాం.
7. ఢిల్లీకి పూర్తి రాష్ట్ర హోదా తీసుకువస్తాం.
8. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తాం.
9. దేశంలోని అవినీతిని పారదోలుతాం. భారతదేశాన్ని అవినీతి రహిత దేశంగా మారుస్తాం.
10. జీఎస్టీని సరళీకరిస్తాం.

## రాష్ట్రంలో నాలుగు రోజులు వర్షాలు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 3040 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తూ వానలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, వనపర్తి, నారాయణపే, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. బుధ, గురువారాల్లోనూ పలు జిల్లాల్లో వానలు పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

## చలో ఆంధ్ర..!

**విశాలభారతి:**

మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో బెంగళూరు నుంచి తమ నగరానికి వెళ్లి తమ అభిమాన నేతలకు ఓటు వేసి తిరిగి బెంగళూరు నగరానికి చేరుకుంటారు.

ఆంధ్రప్రదేశ్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్నికల ఏర్పాట్లు జరుగుతున్నాయి. మే 13న ఆంధ్రప్రదేశ్ లోని ఓటర్లు రాజకీయ నాయకుల పేర్లను మార్చేందుకు సిద్ధమవుతున్నారు. ఇతర ప్రాంతాల్లో నివసించే వారు స్వగ్రామానికి చేరుకుంటున్నారు. బెంగుళూరులో నివసిస్తున్న చాలా మంది తెలుగువారు తమ సొంత ఊర్లకి చేరుకున్నారు. ఏపీఎస్ఆర్టిసి బెంగళూరులో నివసిస్తున్న తెలుగు నివాసితులు వారి నగరానికి చేరుకోవడానికి ప్రత్యేక సేవలను అందిస్తోంది. ఏపీఎస్ఆర్టిసి ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్లోని పలు ప్రాంతాల నుంచి బెంగళూరుకు, బెంగళూరుకు సాధారణ సర్వీసులతో పాటు బెంగళూరు నుంచి ఆంధ్రప్రదేశ్లోని పలు ప్రాంతాలకు ప్రత్యేక సర్వీసులను అందజేస్తుందని బెంగళూరులోని అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు.



బెంగళూరు నగరం నుంచి ఆంధ్రప్రదేశ్లోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు శుక్రవారం 113 ప్రత్యేక బస్సు సర్వీసులు, శనివారం 75 ప్రత్యేక బస్సు సర్వీసులు, ఆదివారం 25 ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసినట్లు ఏపీఎస్ఆర్టిసి అధికారులు తెలిపారు. బెంగళూరు నుంచి ప్రధాన ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. లక్షలాది మంది బెంగళూరు వాసులు ఇప్పటికే తమ సొంత కార్లలో తమ గ్రామాలకు వెళ్లిపోయారు. అనేక నియోజకవర్గాల్లో ఎన్నికల్లో పోటీ చేస్తున్న నేతలు బెంగళూరులో ఉన్న ఓటర్ల కోసం ప్రత్యేకంగా ప్రైవేట్ బస్సులను ఏర్పాటు చేశారు. వీరికి మధ్యాహ్న భోజనం, భోజన వసతి తోపాటు ఉచిత బస్సులు కూడా ఏర్పాటు చేశారు. బెంగళూరు నగరంలోని యలహంక, కేఆర్ పురం, బనశంకరి, ఇట్టుపాడు, మడివాల, మారతహళ్లి, వైట్ఫీల్డ్, హెబ్బాల్, శ్రీరాంపుర తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న తెలుగు ఓటర్లను ప్రైవేట్ బస్సుల్లో వారి వారి ప్రాంతాలకు పిలిపిస్తారు. సాధారణంగా, చాలా ప్రాంతాల్లోని తెలుగు ప్రజలు ఆంధ్రప్రదేశ్లోని వారి స్వస్థలాలకు తరలివెళ్లారు. దింతో బెంగుళూరులోని ఈ ప్రాంతాలు రెండు రోజులు ఖాళీగా ఉన్నాయి

## బోసిపోయిన భాగ్యనగరం

- ఓటేసేందుకు తరలివెళ్లిన హైదరాబాద్ వాసు
- ఖాళీగా దర్శనమిస్తున్న రహదారులు

ఓట్ల పండుగతో భాగ్యనగరం బోసిపోయింది. సోమవారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో.. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఓటు వేసేందుకు సొంతూళ్లకు వెళ్లారు. దీంతో ఎప్పుడూ రద్దీగా ఉండే రహదారులు నిర్మానుష్యంగా మారాయి. హైటెక్సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి, కోఠి, అబిడ్స్, బషీర్బాగ్, నాంపల్లి, లక్డీకాపూల్, అసెంబ్లీ తదితర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు తగ్గాయి. రాత్రి పగలూ తేడా లేకుండా ట్రాఫిక్ ఎక్కువగా ఉండే నగర రహదారులు ప్రస్తుతం.. ఖాళీగా దర్శనమిస్తున్నాయి. తెలంగాణలో లోక్సభ, ఏపీలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు జరగనుంది.

## అల్లు అర్జున్ పర్యటన ఎఫెక్ట్..



- నంద్యాల ఎస్పీపై చర్యలు
- కోడ్ అమలు చేయడంలో ఎస్పీ రఘువీర్ ఫెయిల్

**విశాలభారతి,ఆంధ్ర ప్రదేశ్:**

ప్రముఖ సినీనటుడు అల్లు అర్జున్ పర్యటన నేపథ్యంలో నంద్యాల ఎస్పీ రఘువీర్ రెడ్డిపై చర్యలకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికల కోడ్ అమల్లో విఫలమైన ఎస్పీపై ఛార్జెస్ ఫైల్ చేయాలని ఈసీ ఆదేశించింది. ఎస్పీతోపాటు ఎస్ డీపీవో రవీంద్రనాథ్ రెడ్డి, సీఐ రాజారెడ్డిపైనా శాఖాపరమైన విచారణ జరపాలని డీజీపీకి ఉత్తర్వులు జారీ చేసింది ఎన్నికల సంఘం. కాగా, ఇటీవల నంద్యాలలో అల్లు అర్జున్ పర్యటన వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే. ఆయన పర్యటనకు రిటర్నింగ్ అధికారి ముందస్తు అనుమతులు ఇవ్వలేదు. నంద్యాల ఎమ్మెల్యే, వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి ఇంటికి శనివారం ఉదయం అల్పాహారానికి అల్లు అర్జున్ వెళ్లారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వ్యూహాత్మకంగా నంద్యాల పట్టణ శివారు నుంచే భారీ వాహనాలు, మోటారు సైకిళ్లతో ప్రదర్శనగా పట్టణంలోకి ఆయనను తీసుకువచ్చాయి. ఆయన పర్యటనకు అధికారిక అనుమతులూ లేకపోయినా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఈ విషయాన్ని కొందరు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఒకవైపు మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటన ఉండగా ఇంచుమించు అదే సమయంలో అల్లు అర్జున్ పర్యటన ఉండటంతో జిల్లా కేంద్రంలో కొంతసేపు ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో పోలీసుల తీరుపై ఫిర్యాదులు అందడంతో ఎన్నికల సంఘం నంద్యాల ఎస్పీపై చర్యలకు ఆదేశించింది. టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ శనివారం ఉదయం నంద్యాలలో పర్యటించిన విషయం తెలిసిందే. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రారెడ్డి పోటీ చేస్తున్నారు. శిల్పా రవిచంద్రారెడ్డి, అల్లు అర్జున్ గత పదిహేనేళ్లుగా స్నేహితులు. ఈ క్రమంలోనే తన మిత్రుడు శిల్పా రవి కోసం అల్లు అర్జున్ సతీసమేతంగా నంద్యాలలో అడుగుపెట్టారు. శిల్పా రవి ఇంటికి చేరుకున్న అల్లు అర్జున్ ను చూసేందుకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్, వైసీపీ ఎమ్మెల్యే శిల్పా రవిలపై కేసు నమోదైంది. తమ అనుమతి లేకుండా భారీగా జన సమీకరణ చేశారంటూ నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు సెక్షన్ 188 కింద కేసు నమోదు చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
3
సోమవారం, 13.05.2024
హైదరాబాద్



# పోలింగ్ ప్రశాంతంగా జరగాలి

**మరిపెడ, విశాలభారతి:** ప్రతి ఒక్కరూ పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి తెలియజేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతి ఒక్కరు లైన్ వెళ్ళేటట్లు చూసుకోవాలని ,ఎవరికి కేటాయించిన విధులను వారు బాధ్యతగా నిర్వర్తించి పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు కృషి చేయాలనీ తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తెలియజేశారు.పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు మరియు మండే వస్తువులు లాంటి నిషేధించిన వస్తువులను ఎవరు కూడా పోలింగ్ బూత్ లోనికి తీసుకొని రాకుండా చూడాలని తెలిపారు. పోలింగ్ సాయంత్రము 06:00 గంటల వరకు ఉంటుందని ఆ తరువాత ఎవరు వచ్చిన లోపలికి పంపకూడదు అని, ఒక వేళ అప్పటికే Q లో ఉంటె వారికి పోలింగ్ అధికారి టోకెన్స్ ఇవ్వడం జరుగుతుందని వారిని మాత్రమే ఒక్కరికీ ఓటింగ్ కు పంపాలని సూచించారు.పోలింగ్ కేంద్రం వద్ద అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపించినా లేదా ఏదైనా సమస్య తలెత్తినా వెంటనే రూట్ మొబైల్ ఇంచార్జి అధికారికి, స్థానిక పోలీసు అధికారులకు సమాచారం అందించాలని అందుకు సంబంధిత అధికారుల అందరి ఫోన్ నంబర్లను ఫీడ్ చేసుకోవాలని సూచించారు. ఒక్కొక అసెంబ్లి నియోజక వర్గం నకు పోలీస్ నోడల్ అధికారులు ఉంటారని అవసరమైతే సమస్యను బట్టి వారికి కూడ సమాచారం అందించాలని ఆదేశించారు.
శాంతియుత మరియు స్వేచ్ఛపూరిత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ సిబ్బంది కృషి చేయాలని అదేవిధంగా ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- నాగరాజు రెడ్డి



**చిట్యాల, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా నేడు జరగబోయే పోలింగ్ లో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు కూడా ఓటు వినియోగించుకోవాలని చిట్యాల మండల బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ తుమ్మల నాగరాజు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, రాజకీయ నాయకులు , ఉద్యోగులు, యువకులు, భారత రాజ్యాంగం కల్పించిన ఓటు ఐదు సంవత్సరాల పరిపాలనలో పోలింగ్ కేంద్రంలో మీరు వేసే ఓటు ఒక్క నిమిషమైనా మన భవిష్యత్తు గురించి ఆలోచన చేసి ఓటు వేయాలని మీ ఓటును ప్రభావితం చేసే నాయకులని కాకుండా మన భవిష్యత్ కు ప్రణాళిక రచించే నాయకులను ఎన్నుకోవాలని తెలంగాణ పిలుపునిచ్చారు.




# ఇండియా కూటమిని గెలిపించాలి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి

**కురవి,విశాల భారతి**: దేశ సమగ్రత సమైక్యత కాపాడడానికి భారత రాజ్యాంగాన్ని పరిరక్షణకై ఇండియా కూటమిని గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ నియోజక వర్గ కార్యాలయం కురవిలో జరిగిన పాత్రికేయ సమావేశంలో నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్ల బిజెపి పాలనలో దేశంలో మునిపెన్నడూ లేని విధంగా అసమానతలు పెరిగాయని కింది స్థాయిలో ఉన్న 50 శాతం ప్రజల దగ్గర కేవలం 15 మాత్రమే,10 శాతం కుబేరుల దగ్గర 65 శాతం సంపద పోగు పడటం దేశ సంపదను మోడీ కార్పొరేట్లకు కట్టబెట్టడానికి నిదర్శనమని అన్నారు. ఈ ఎన్నికలలో బిజెపి గెలిస్తే ఇక ఎన్నికలే ఈ దేశంలో జరగవని, ఒకే మతం ఒకే బాష, ఒకే ఎన్నికల పేరుతో అధ్యక్ష తరహా పాలన ప్రారంభించి నియంతృత్వ పాలన తీసుకువచ్చే అవకాశం ఉన్నందున, బిజెపి బీఆర్ఎస్ మిత్రులను ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని పిలిపించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, తురక రమేష్, కన్నె వెంకన్నలు పాల్గొన్నారు.

# పోలింగ్ రోజు పటిష్ట బందోబస్తు

- ఓటర్లు ప్రలోభాలకు గురి కావద్దు
- గొడవలు పెట్టుకోవద్దు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దు
- ప్రతిఒక్కరూ ఓటు వెయ్యాలి
- రాహుల్ హెగ్డే ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా



**సూర్యాపేట, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి తుది ఘట్టానికి వచ్చామని కట్టుదిట్టమైన పోలీసు భద్రత తో ఎన్నికల సామాగ్రి అంతా పోలింగ్ కేంద్రాలకు చేరిందని, ఓటర్లు ప్రలొబాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపీఎస్ కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్లు నిబంధనలు ప్రతి ఒక్కరు అనుసరించాలని తెలిపారు.144 సెక్షన్ అమలులో ఉన్నందున బయట ఎక్కడ కూడా గుంపులు గుంపులుగా చేరవద్దని, మద్యం అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటు వేయడానికి వచ్చే ఓటర్లు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# తప్పుడు ప్రచారం నమ్మవద్దు

- ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్: విశాల భారతి**రాజకీయ లబ్ధి పొందడం కోసం ప్రతిపక్ష నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు నమ్మరాదని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో జరిగిన పాత వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ లబ్ధి పొందడానికి ప్రతిపక్షాలు కుట్ర పన్నుతున్నాయని అన్నారు. తనకు జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కర్ల మధ్య ఎలాంటి విభేదాలు లేవని.. తామిద్దరం ఒకటేనని అందువల్ల కార్యకర్తలు అభిమానులు ప్రజలు ఎవరు ఈ పుకార్లను ఎవరు నమ్మరాదని కోరారు. ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# భగీరథ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

- సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర పిలుపు



**శేరిలింగంపల్లి,విశాలభారతి:**భూమండలంపై సర్వ జీవులకు ప్రాణాధారమైన పవిత్రమైన గంగను దివి నుండి భువికి తీసుకువచ్చిన శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పిలుపునిచ్చారు. శనివారం గచ్చిబౌలి అంజయ్య నగర్ లోని రాష్ట్ర సగర సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సగర కుల గురువైన శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఈనెల 14వ తేదీ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కఠోరమైన దీక్షతో ఒంటి కాలుపై తపస్సు చేసి పరమశివుని ఒప్పించి మెప్పించి పవిత్ర గంగను దివి నుంచి భువికి తీసుకువచ్చిన మహానుభావుడు భగీరథుడు అని, అలాంటి మహనీయుని జయంతి వేడుకలు నిర్వహించుకోవడం ఈ సమాజానికి అవసరమని అభిప్రాయపడ్డారు. సగర జాతి కుల గురువైన భగీరథ మహర్షి జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామం, మండలం, జిల్లా కేంద్రాలలో సగరులు ఎక్కడికక్కడ ఘనంగా నిర్వహించాలని సగర జాతికి ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు భగీరథుని జయంతి వేడుకలు జరుపుతున్నప్పటికీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడానికి ఎన్నికల కోడ్ రావడంతో ఈ సంవత్సరం నిర్వహించడం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం ఆధ్వర్యంలో బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నిర్వహించనున్న శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇతర ప్రముఖులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సగరులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్ రాములు సగర, యువజన సంఘం అధ్యక్షులు సీతారాం సగరలు ఉన్నారు.



# ఎన్నికల విధులకు గైర్హాజరైన వారిపై కేసు నమోదు

**నల్లగొండ, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దేవరకొండ నియోజకవర్గంలో ముందస్తు అనుమతి లేకుండా ఎన్నికల విధులకు గైర్హాజయిన 48 మంది పైన ఆర్పీ ఆక్ట అ/ సె 134 క్రింద కేసులు నమోదు చేసినట్లు జిల్లా యస్.పి దీప్తి ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన, గైర్హాజరైన కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# శాంతి భద్రతల విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

- ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి

**నల్లగొండ, విశాలభారతి:** 13 ఆదివారం లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతమైన వాతావరణంలో జరుగుటకు ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా యస్.పి చందనా దీప్తి ఐపిఎస్ అన్నారు. నల్లగొండ పట్టణ కేంద్రంలోని యన్.జి కళాశాల ఈ వి యం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పార మిలటరీ బలగాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా యస్.పి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతం వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించుటకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి మరియు సిబ్బంది కృషి చేయాలని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఎన్నికల సిబ్బందికి సమన్వయంతో జిల్లా పోలీస్ సిబ్బంది పనిచేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అన్ని సౌకర్యాలు ఉండేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సరిచూసుకోవాలని, ఓటర్లు క్యూలైన్లు పాటించే విధంగా, పోలింగ్ కేంద్రాల్లోకి ఎలాంటి మండే పదార్థాలు ఇతర రసాయనాలు తీసుకెళ్ళకుండ జాగ్రత్తగా తనిఖీ చేయాలని, 100 మీటర్ల పరిధిలోకి ఎవ్వరూ రాకుండా చూడాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వహించే వారు, ప్రధానంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గల గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని,పలు జాగ్రత్తలు సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే డబ్బు,మద్యం పైన నిఘా పెట్టాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని,ఎవరైనా ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడినట్లయితే తక్షణమే సంబంధిత పై అధికారులకు తెలపాలని అన్నారు. ఓటర్లకు భరోసా కలిగించే విధంగా ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహించాలని పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి తెలిపారు.రేపు ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగే ఎన్నికల బందోబస్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్పి రాములు నాయక్, డీఎస్పీ శివరాం రెడ్డి, సిఐలు, ఎస్ ఐ లు, పాల్గొన్నారు.



# హరిహర టౌన్షిప్ లో ఘనంగా తల్లి పాదపూజోత్సవం

**కల్వకుర్తి, విశాలభారతి** సమాజంలో తల్లిని మించిన గురువు లేరని, ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను దైవ సమానులుగా భావించి గౌరవించాలని కల్వకుర్తి పట్టణ పరిధిలోని హరిహర టౌన్షిప్ కాలనీవాసులు అన్నారు. శనివారం రాత్రి టౌన్షిప్ లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవం సందర్భంగా తల్లిపాజ పూజ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కాలనీకి చెందిన సుమారు 100 మంది మాతృమూర్తులకు వారి సంతానం తల్లి పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. సమాజంలో స్వార్థం లేని ప్రేమ కేవలం తల్లి ప్రేమనేనని, తన ప్రేమతో దేన్నైనా మరిపించగల శక్తి కేవలం తల్లికి మాత్రమే ఉందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హరిహర టౌన్షిప్ కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# మాతృమూర్తికి నీరాజనం

**అనంతగిరి, విశాలభారతి:** మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో మాజీ సర్పంచ్ కూరపాటి భూపతి ఆధ్వర్యంలో తన కుటుంబ సభ్యులతో కలిసి అంతర్జాతీయ మాతృ దినోత్సవం(మదర్స్ డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూరపాటి భూపతి మాట్లాడుతూ ప్రతీ అమ్మకు నిజానికి ఆరోజు ఈరోజు కాకుండా ప్రతి రోజూ అమ్మ రోజేనని పేర్కొన్నారు.ఈ అవనిలో దేవుడు ఎన్నో అద్భుతాలు సృష్టించాడు. అపురూపమైన ప్రేమ ఏదైనా ఉంది అంటే అది ఒక అమ్మ ప్రేమ మాత్రమేనని, మాతృమూర్తులందరికి మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ కబీర్ కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు మీరా , సూరి,అచ్చయ్య,ఏసోబు అలీఫ్, రామయ్య,పరుశురాం, జయమ్మ ,మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన సిపి మహంతి

**సైదాపూర్ విశాల భారతి** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉందని, ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని సిపి మహంతి అన్నారు. మండలంలోని ఎక్లాస్పూర్,వెన్నంపల్లి పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, పోలింగ్ కేంద్రాల్లో భద్రత, గతంలో జరిగిన అవాంఛనీయ సంఘటనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్ ఎస్ఐ జన్ను ఆరోగ్యంతొ సమీక్షించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరికి వారు ఎన్ని కల నియమావళి అనుసరించి, ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించాలని, అప్పుడే ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటువేసే వీలుంటుందన్నారు. ఆయన వెంట ఎస్ పోలీస్ సిబ్బంది కేంద్ర బలగాలు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సామగ్రి, సిబ్బంది


**భీమదేవరపల్లి విశాల భారతి** పార్లమెంట్ ఎన్నికలు నేడు జరగనున్న నేపథ్యంలో మండలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకున్నారు. సామగ్రి కూడా చేరుకుంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని 22 గ్రామాల్లో 46 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. పోలీసు బలగాలను మోహరించి ఈ ఎన్నికలు జరిగేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. 184 ఎన్నికల సిబ్బంది 4 ప్రత్యేక అధికారులు పాల్గొంటున్నారని ఎంపీడీవో వీరేశం తెలిపారు.

# జిల్లాలో 48 ఆదర్శ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్




**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ శాతం పెంచేందుకు ఆదర్శ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లో ప్రతి నియోజక వర్గం లో ఐదు ఆదర్శ మహిళ పోలింగ్ కేంద్రాలు , ఒక్క ఆదర్శ వికలాంగుల పోలింగ్ కేంద్రం , ఒక ఆదర్శ యూత్ పోలింగ్ కేంద్రం అలాగే ఐదు ఆదర్శ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి పోలింగ్ కేంద్రాలను ఓటర్లు తప్పక వినియోగించుకొని ఓటింగ్ శాతం పెంచి ఇతర పోలింగ్ కేంద్రాలకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.



# సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి

- సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను పరిశీలించిన ఎస్పి రాహుల్ హెగ్డే

**సూర్యాపేట, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ఎలక్షన్స్ సెల్, సోషల్ మీడియా మానిటరింగ్ యూనిట్, పోలీస్ కంట్రోల్ రూమ్, సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ లను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదివారం పరిశీలించారు. ఆన్లైన్ మానిటరింగ్ చేసే సిబ్బంది యాక్టివ్ గా పని చేయాలని, విధుల నిర్వహణలో డ్యూటీ పాయింట్స్ లో ఉన్న సిబ్బందిని ఎప్పటికప్పుడు ఆ అప్రమత్తం చేయాలని సూచించారు. సీసీటీవీ లను, వెబ్ కెమరాలను ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలి, అన్ని స్థితిగతులను నమోదు చేయాలని కోరినారు. కమ్యూనికేషన్ ముఖ్యమని తెలిపినారు. ఎస్పీ వెంట ఇన్స్పెక్టర్ లు వీర రాఘవులు, ఎలక్షన్ సెల్ ఎస్ ఐ విష్ణుమూర్తిని, కమ్యూనికేషన్ ఎస్ ఐ రాంబాబు ఉన్నారు.

# ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరగాలి

- ఎన్నికలకు ప్రజలు సహకరించాలి
- చట్టంపై అవగాహన కలిగి ఉండాలి
- ఎస్సై నవీన్ కుమార్



**అనంతగిరి, విశాలభారతి:** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మండలాల్లో 144 సెక్షన్ అమల్లో ఉందని, సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల ఎస్సై నవీన్ కుమార్ వెల్లడించారు. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 144 సెక్షన్ అమలైందని,ప్రతి ఒక్కరూ సహకరించలి లేనియెడల వారిపై కఠినమైన్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతగిరి మండలంలో 33 పోలింగ్ బూతులు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను నిర్వహిస్తామని అన్నారు. పార్లమెంటు ఎన్నికల పోలింగ్ రోజు నుంచి మరుసటి రోజు వరకు మండల ప్రజలు కాకుండా ఇతర వాళ్లు ఉంటే వారు ఊర్లకి వెళ్లాలని గురి చేస్తే 100 నెంబర్ కి డయల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేయలేని వారు సివిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే నేరుగా ఎలక్షన్ కమిషన్ చేరుతుందని సూచించారు. ఓటర్లను బెదిరించిన, ప్రభావితం చేసినా తీవ్ర పరిమాణాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసినా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సెక్షన్ 144 అమల్లో ఉంటుందని హెచ్చరించారు.మద్యం సేవించి ఘర్షణకు పాల్పడిన నటినైనా చర్యలు తీసుకుంటాం అన్నారు. ఎన్నికల ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని పేర్కొన్నారు.

# ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సజావుగా జరగాలి

- సూర్యాపేట డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలన
- రూట్ వారీగా వెళ్లే వాహనాల పరిశీలన
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్ వెంకట్రావ్



**సూర్యాపేట, విశాలభారతి:** ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. ఆదివారం స్థానిక సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన నల్గొండ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్ డిట్రిబ్యూషన్ సెంటర్ ను సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మణిక్యరావు సూర్యవంశీ , యస్.పి రాహుల్ హెగ్దే లతో కలసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నియోజక వర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన డిట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఆయా పరిధిలో గల పోలింగ్ కేంద్రాలకు రూట్ ల వారీగా పోలింగ్ సిబ్బంది, ఈవిఎమ్స్ సెక్టార్ అధికారి పర్యవేక్షణ లో పోలీస్ బందోబస్తుతో వాహనాలను తరలించామని కలెక్టర్ తెలిపారు. అదేవిదంగా జిల్లాలో ఏర్పాటు చేసిన 112 రూట్లలో 1201 పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 10,000,12 మంది ఓటర్లు ఉన్నారని, 123 సెక్టార్ అధికారులు, 5600 మంది పోలింగ్ అధికారులు అలాగే 173 మంది మైక్రో అబ్జర్వర్లు,వాలంటరీలు 729 మంది, అంగవైకల్యం ఉన్న వారికై 729 ఆటోలు ఏర్పాటు చేశామని తెలిపారు. 229 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో లోపల, బయట 458 కెమెరాలను పోలింగ్ పరిశీలన జరుగుతుందని తెలిపారు. 1201 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ జరుగుతుందని అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రంలో ఐదు మంది పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తారని తెలిపారు. అంతకు ముందు కోదాడ లోని ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సాధారణ పరిశీలకులు తో కలసి కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. తేదీ 13.5.2024 న పోలింగ్ ఉదయం 7.00 ల నుండి సాయంత్రం 6.00 వరకు జరిగితుందని ఓటర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన 12 రకాల గుర్తింపు కార్డులలో అయినా ఏదైనా ఒకటి చూపి ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సి. విజిల్ ద్వారా 69 ఫిర్యాదులకు 53 పరిష్కరించామని, 16 డ్రాప్ అయ్యాయని తెలిపారు. జిల్లాలో అన్ని చెక్ పోస్టుల ద్వారా నేటి వరకు నగదు రూ.2,92, 07,642 .00 అలాగే బంగారం, వెండి విలువ రూ.1,21,43,767.00 అలాగే ఇతర వస్తువులు 1,06,96,801.90 సీజ్ చేసామని అలాగే సీజ్ చేసిన నగదు రూ.2,32,642.00 అలాగే మొత్తం సీజ్ చేసిన బంగారం, వెండి అలాగే ఇతర వస్తువులు విడుదల చేయడం జరిగిందని నగదు రూ. 75 వేలు మాత్రమే బాధితులకు అందచేయవలసి ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ వేణు మాధవ్, డి.ఎస్.పి. రవి, తహసీల్దార్లు శ్యామ్ సుందర్ రెడ్డి, కృష్ణయ్య, మహేంద్ర రెడ్డి, వినోద్ కుమార్, ఆర్.టి.సి జి. ఏకాంబరం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పిన పల్లె వెలుగు బస్సు



**బూర్గంపాడు, విశాలభారతి :** ప్రమాదవశాత్తు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లిన సంఘటన ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించిన స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు నుండి భద్రాచలం వెళుతున్న మణుగూరు డిపోకు చెందిన టీఎస్ 28 ఏ 2219 నెంబర్ గల ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు బూర్గంపాడు మండల పరిధిలోని మోతే గ్రామం దాటిన తర్వాత ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయిన సందర్భంలో బస్సు బ్రేకులు ఫెయిల్ అవడంతో అదుపుతప్పి ప్రధాన రహదారి పక్కన ఉన్న కాలువలోకి దూసుకు వెళ్లింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. 20 మందికి స్వల్ప గాయాలు కాగా, మరో పది మందికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. స్థానికులు స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.



# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**కోదాడ, విశాలభారతి:** నల్లగొండ పార్లమెంట్ ఎన్నికకు సంబంధించి కోదాడ నియోజకవర్గంలో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణంలోని బాలాజీ నగర్ లోని ప్రభుత్వ గోదాం వద్ద పోలింగ్ సిబ్బందికి ఈవీఎంలను, ఎన్నికల సామాగ్రిని ఆర్డీవో సూర్యనారాయణ పర్యవేక్షణలో పంపిణీ చేశారు. కోదాడ నియోజకవర్గంలో మొత్తం 2,45,187 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,19,172 మంది, మహిళలు 1,25,997 మంది ట్రాన్స్ జెండాలు 18 మంది ఉన్నారు. నియోజవర్గంలో మొత్తం 296 పోలింగ్ బూత్ లు ఉండగా 1500 మంది పోలింగ్ సిబ్బంది 700 మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పోలీసులు విధుల్లో పాల్గొంటున్నారు. బాలాజీ నగర్ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ వెంకట్రావు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల నిర్వహణలో ఎటువంటి ఆకుతోకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎటువంటి ప్రలోభాలకు గురికావద్దని ఎన్నికల నిర్వాహకులకు సూచించారు. ఓటు వేయటానికి వచ్చిన ఓటర్ మహాశయులకు ఇటువంటి అసౌకర్యాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందులకు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సూచించాలని కోరారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- దబ్బటి శేఖర్ సామాజిక కార్యకర్త



**చౌటుప్పల్ విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ మాట్లాడుతూ మే 13 నా సోమవారం రోజున తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా సోమవారం రోజున జరగబోయే ఎన్నికల్లో మహిళలు , రాజకీయ నాయకులు, ఉద్యోగులు, యువకులు, భారత రాజ్యాంగం కల్పించిన ఓటు ఐదు సంవత్సరాల పరిపాలనలో పోలింగ్ కేంద్రంలో మీరు వేసే ఓటు ఒక్క నిమిషమైనా మన భవిష్యత్తు గురించి ఆలోచన చేసి ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ మీ ఓటును వృధా చేసుకోకుండా మీ యొక్క ఓటు ను వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాను.

# కామ్రేడ్ రొడ్డ అంజయ్య గారి ద్వితీయ వర్ధంతి కార్యక్రమం



**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో అమరజీవి కామ్రేడ్ రోడ్డు అంజన్న గారి ద్వితీయ వర్ధంతి సిపిఎం పార్టీ మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎండి పాషా ఎర్ర ఉషయ్య గారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి రోడ్డు అంజయ్య చిన్ననాటి నుండి ఎర్రజెండాను ఆకర్షితులై తుది శ్వాస విడిచే వరకు వ్యవసాయ కార్మికులు ప్రజలు పార్టీ శ్రేణులు కార్మికులకు ప్రాణంగా చూసుకున్నారని, అంజయ్య గారు భౌతికంగా లేకున్నా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంజయ్య గారు అనేక సందర్భాల్లో పిల్లాయిపెల్లి కాలువ ఉపాధి హామీ హక్కుల కోసం సమరశీల పోరాటాల నిర్వహించి కార్యకర్తలు సన్నద్ధం చేశారని వారు అన్నారు.1503 రోజులు రిలే నిరాహార దీక్షలు చేపట్టి ఫిలాయిపల్లి కాలువ నీరు మండలానికి వచ్చే విధంగా అనేక ధర్నాలు నిరాహార దీక్షలు రాస్తారోకలు పార్టీ శ్రేణులు వెంబడి అమర నిరాహార దీక్ష కూడా చేపట్టారన్నారు.ఆయన అంతిమ శ్వాస వరకు పార్టీ మరియు వ్యవసాయ కార్మిక సంఘంలో పని చేసుకుంటూ సంగారెడ్డికి మీటింగ్ కు వెళ్లి తుది శ్వాస విడిచారని సీతారాములు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మున్సిపల్ కార్యదర్శి ఎర్ర ఊశయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు బోయ యాదయ్య, మున్సిపల్ కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్,బండారు నరసింహ, బత్తుల దాసు, భావనలపెల్లి స్వామి బొడ్డు రాజు, బండారు విక్రమ్, ప్రకాష్, ఎండి ఖయ్యూం, ఎండి ఖాసిం,సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, రామచంద్రారెడ్డి, దాసరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




# చందానగర్ లో జనతామార్ట్ ప్రారంభం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** పేద మహిళల జీవనోపాధికి పలు రకాల ఉత్పత్తుల తయారీలో ఉచితంగా శిక్షణనందిస్తూ, వాటికి తగు మార్కెట్న కల్పించేలా జనతా మార్ట్ సెంటరు ప్రారంభించడం. అభినందనీయమని ప్రముఖ కాస్మోటాలజీ సర్జన్ డాక్టర్ అవ్యకత జగదీశ్రెడ్డి అన్నారు. ఆదివారం చందానగర్లో జీవనోపాధి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వీతిక జనతా మార్ట్ (చౌకధరల దుకాణం)ను ఆమె తెలంగాణ లేబర్ ఉమెన్ సెల్ అధ్యక్షులు బనావంతు సుజాతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద మహిళలకు జీవనోపాధిలో ప్రత్యేక శిక్షణను ఉచితంగా అందించడమే కాకుండా వారు ఉత్పత్తి చేసే పలు రకాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సైతం కల్పించడం అభినందనీయమన్నారు. ఆసక్తి కలిగిన మహిళలు ఉచితంగా శిక్షణను పొందవచ్చని నిర్వహకులు తెలిపారు. మార్టో మహిళలు తయారు చేసే అగర్బత్తులు, ఫ్లోర్ క్లీనింగ్ లిక్విడ్స్, న్యాపికిన్స్ తదితర ఉత్పత్తులు స్వల్ప ధరలకు అందుబాటులో ఉంటాయన్నారు.



# బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీకి షాక్

- కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్. దొంతర బొయిన మహేశ్వరి
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కార్పొరేటర్ పోగుల నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో చేరిక

**మేడిపల్లి,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ కార్పొరేటర్ దొంతరబోయిన మహేశ్వరి ,మేడ్చల్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దొంతరబోయిన కృపాసాగర్ బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని రాజీనామా చేసి బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ పోగుల నరసింహారెడ్డి. ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్, తోటకూర అజయ్ యాదవ్, సుమన్ నాయక్ పాల్గొన్నారు.

# ఓటు దేశభక్తితో సమానం

- ప్రతి ఒక్కరు ఓటింగ్లో పాల్గొనాలి.
- యువత ఓటును నెగ్లెక్ట్ చేయద్దు.
- బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గానుగపాటి సూర్యనారాయణ శర్మ.



**ముషీరాబాద్,విశాలభారతి:** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు దేశభక్తితో సమానమని బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గానుగపాటి సూర్యనారాయణ శర్మ పేర్కొన్నారు. నూతన ఓటరు యువత ఓటును నెగ్లెట్ చేయకుండా ప్రతి ఒక్కరు ఓటింగ్లో పాల్గొనాలని సూచించారు. ప్రతిసారి జరిగే ఎన్నికల్లో ఓటింగ్ శాతం తగ్గుతుండటంతో ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ముషీరాబాద్ లోని తన కార్యాలయంలో సూర్యనారాయణ శర్మ మాట్లాడారు.దేశ భవిష్యత్ యువత మీదే ఆధార పడి ఉందని
యువత తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.
నేడు జరిగే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటర్లు ప్రజలు ఉదయాన్నే పోలింగ్ కేంద్రానికి చేరుకొని రాజ్యాంగం కల్పించిన తమ అమూల్యమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా మొదటి సారిగా ఓటు హక్కును పొందిన యువత కచ్చితంగా తమ ప్రాథమిక హక్కు ఐన ఓటు వేసి ప్రతీ ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని కోరారు.

# చేవెళ్ల పార్లమెంట్ లో బీఆర్ఎస్ జెండా ఎగరరేస్తాం

- బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు దారు వెంకట్ రావు



**శేరిలింగంపల్లి,విశాలభారతి;** చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయం ఖాయమని, లక్ష ఓట్ల మెజార్టీ లక్ష్యంగా కార్యకర్తలు పని చేస్తున్నారని శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు దారు వెంకట్ రావు అన్నారు. ఆదివారం హైదర్ నగర్ డివిజన్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు కాలేదని,బీజేపీ పదేళ్ల కాలంలో చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేయలేదని ఆరోపించారు.కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఒక బిసి బిడ్డగా రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉన్నప్పుడు జిల్లాలో చేపట్టిన అభివృద్ధి నేటికి సాక్షాత్కారమన్నారు.ఆ తర్వాత పదవి లేకపోయినా సమస్యల పరిష్కారంకోసం 30 ఏళ్లుగా బీసీ,ఎస్సీ,ఎస్టీల కొరకు ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు.ఆయన్ను ఎంపీగా గెలిపిస్తే చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థంగా సేవలను అందిస్తారని తెలిపారు.



# వెంకటరామి రెడ్డి విజయం ఖాయం

- మెదక్ మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే
- రెండో స్థానం కోసం కాంగ్రెస్, బీజేపి పోటీ
- శాసన మండలి మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి

**పటాన్చెరు, విశాలభారతి:** మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామి రెడ్డి విజయం ఖాయమైందని, మెదక్ పార్లమెంట్ స్థానం మళ్లీ బీఆర్ఎస్ పార్టీదేనని శాసనమండలి మాజీ ప్రొటెం చైర్మన్ వి.భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన రామచంద్రాపురంలోని నివాసంలో మాట్లాడుతూ వెంకటరామి రెడ్డి భారీ మెజారిటీతో గెలవబోతున్నారని, కాంగ్రెస్, బిజెపి పార్టీలు రెండో స్థానం కోసం పోటీ పడుతున్నాయని చెప్పారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ఆ పార్టీకి నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పాలన అందించిందని గుర్తు చేశారు. మాజీ ఐఏఎస్ అధికారిగా పని చేసిన వెంకటరామి రెడ్డి మంచి మనసున్న మారాజు, ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తి అని తెలిపారు. రూ.100 కోట్లతో ట్రస్టును ఏర్పాటు చేసి పేద విద్యార్థుల చదువుకు, బడుగుల ఆరోగ్యాలకు ఖర్చు చేస్తానని వెంకటరామిరెడ్డి ప్రకటించడం గొప్ప విషయమన్నారు. గ్రూప్స్, సివిల్స్ చదివే విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి తనలా తయారు చేసేందుకు ఆయన ముందుకు రావడం గర్వించదగినదని పేర్కొన్నారు. వెంకటరామిరెడ్డి విజయం కోసం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని చెప్పారు. ఈ ఎన్నికల్లో వెంకటరామిరెడ్డిని రికార్డు మెజారిటీతో గెలిపించుకుంటామని భూపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు వీ.ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామి రెడ్డికు భారతి నగర్ డివిజన్ నుంచి భారీ మెజారిటీ అందిస్తామని చెప్పారు. అభ్యర్థి విజయం కోసం బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు కష్టపడి పనిచేశారని తెలిపారు. మెదక్ ఎంపీగా వెంకటరామి రెడ్డికి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య, పరమేశ్ యాదవ్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యకు పేదరికం అడ్డు కాదు

- ఇంటర్మీడియట్లో 2వ ర్యాంకు సాధించిన రాచకొండ వైశాలి.

**హైదరాబాద్,విశాలభారతి:** పట్టుదల కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించింది రాచకొండ వైశాలి. ఉప్పల్ నియోజకవర్గ మల్లాపూర్ కు చెందిన రాచకొండ సాయిబాబా పేద కుటుంబం కుమార్తె రాచకొండ వైశాలి ఎన్నో సమస్యలను అధిగమించి ఇంటర్మీడియట్ ఫలితాల్లో రెండవ ర్యాంకు సాధించి విద్య పేదరికం కి అడ్డు కాదని తేల్చి చెప్పింది. వైశాలి ప్రతిభను గుర్తించిన అఖిలభారత ఎస్సి, ఎస్టీ బీసీ సంఘాల నాయకులు అడ్వకేట్ పీవీ రమణ, సుప్రీం కోచింగ్ సెంటర్ నిర్వాహకులు చంద్రమౌళి, కృష్ణ యాదవ్, విజయ్ కుమార్ వైశాలిని ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాల బాలికలు వైశాలిని ఆదర్శంగా తీసుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణతై భారతదేశం ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా వైశాలికి శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

వి-శాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com

vishalabharathi Telugu Daily

సోమవారం,
13.05.2024
హైదరాబాద్




# బాలయ్య బర్త్ డే ట్రీట్‌కు రెడీ

బాలకృష్ణ కొత్త సినిమాపై మరో అప్ డేట్ తెలుస్తోంది. వాల్తేరు వీరయ్య సినిమాతో గతేడాది సూపర్ హిట్ కొట్టిన డైరెక్టర్ బాబీ దర్శకత్వంలో బాలకృష్ణ NBK 109 మూవీ చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి వచ్చిన గ్లింప్స్‌కు ఫుల్ క్రేజ్ వచ్చింది. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి మరో క్రేజీ న్యూస్ చక్కెర్లు కొడుతోంది. జూన్ 10 బాలకృష్ణ బర్త్ డే సందర్భంగా ఈ సినిమా నుండి మేకర్స్ టైటిల్ రివీల్ చేయనున్నట్లు తెలుస్తుంది. దీంతో ఈ విషయం తెలుసుకున్న బాలయ్య ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్య దేవరనాగవంశీ, సాయి సౌజన్య కలిసి నిర్మిస్తున్నారు. రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్నాడు.



# డ్యుయల్ రోల్‌లో దేవరకొండ

టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ వరుసగా తన సినిమాలను ప్రకటించారు. తన బర్త్ డే సందర్భంగా రెండు సినిమాలను ప్రకటించారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో VD14కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. టాక్సీవాలా ఫేం రాహుల్ సంకీర్త్యన్ ఈ మూవీని డైరెక్ట్ చేస్తున్నాడు. ఇతిహాసాలు రాయలేదు.. అవి హీరోల రక్తంలో ఇమిడిపోయాయి.. అంటూ మేకర్స్ షేర్ చేసిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన ఓ న్యూస్ ఫుల్ వైరల్ గా మారింది. ఈ మూవీలో విజయ్ దేవరకొండ డ్యుయల్ రోల్‌లో కనిపించబోతున్నాడన్న వార్త ఫిల్మ్ నగర్ లో వినిపిస్తోంది. ఒక పాత్రలో యుద్ధవీరుడిగా, మరో పాత్రలో సామాన్యుడిలా కనిపించనున్నట్లు టాక్. 18541878 మధ్యకాలంలో సాగే కథతో సినిమా రాబోతున్నట్లు ప్రీ లుక్ పోస్టర్‌తో మేకర్స్ తెలిపింది.




# నేనలా ఉండటమే తనకిష్టం..

బజార్ ఇండియా మాగజైన్ కవర్ ఫొటో ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఆ ఫొటోలో అలియా స్టిల్‌కి యువత ఫిదా అయిపోతున్నారట. తల్లి అయిన కూడా అలియాలో టీనేజ్ లుక్ పోలేదని, చాలామంది అభిప్రాయపడుతున్నారు. దీనిపై ఈ అందాలబొమ్మ మాట్లాడుతూ 'తల్లి కావడానికి అందంగా కనిపించడానికి సంబంధం లేదు. ఇంకా మాట్లాడే అమ్మ అయిన తర్వాతే ఆడవాళ్లు అందంగా ఉంటారు. ఆ అందం భర్తలకే తెలుస్తుంది. నేను ఇప్పటికీ టీనేజ్ లుక్‌లో కనిపిస్తున్నానంటే కారణం రణ్‌బీర్. నేనలా ఉండటమే తనకిష్టం. అందుకే అలాగే ఉంటున్నా. మీ అందరికీ అలాగే కనిపిస్తున్నా.' అంటూ అందంగా నవ్వేసింది అలియా. గత ఏడాది రెండు సినిమాలు మాత్రమే చేసిన అలియా, ఈ ఏడాది మాత్రం 'జిగ్రా' అనే సి నిమాకు నిర్మాతగా వ్యవహరిస్తున్నది. హీరోయిన్‌గా ఏ సినిమాకూ సైన్ చేయలేదు.

# మే 15న 'డబుల్ ఇస్మార్ట్' దిమాకికిరికిరి టీజర్

డబుల్ ఇంపాక్ట్ తో ఇస్మార్ట్ మ్యాడ్ నెస్ క్రియేట్ చేసే సమయం ఆసన్నమైంది. డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, ఉస్తాద్ రామ్ పోతినేనిల క్రేజీ కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్ ఇండియా చిత్రం 'డబుల్ ఇస్మార్ట్' నుండి దిమాకికిరికిరి అప్‌డేట్ వచ్చింది. ఈ బ్లాస్ట్ మాస్ యాక్షన్ ధమాకేధార్ ఎంటర్‌టైనర్ టీజర్‌ను మే 15న రామ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయనున్నారు. టీజర్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రామ్‌ని ఫేస్ మాస్క్‌తో పవర్-ప్యాక్డ్ అవతార్‌లో కనిపించారు. పులి చారల చొక్కా, టోర్న్ జీన్స్ ధరించి, ఒక చేతిలో సిగరెట్, మరో చేతిలో క్రాకర్స్ పట్టుకుని కనిపించారు రామ్ దిమాకికిరికిరి టీజర్ ని ప్రామిస్ చేసే పోస్టర్‌లో ఇంటెన్స్ లుక్ తో కనిపించారు. ఇస్మార్ట్ శంకర్ సెకండ్ ఇన్స్టాల్మెంట్ గా వస్తున్న ఈ హై-బడ్జెట్ ఎంటర్‌టైనర్ షూటింగ్ ప్రస్తుతం ముంబైలో జరుగుతోంది, ఇందులో ప్రముఖ తారాగణం పాల్గొంటుంది. త్వరలోనే ఈ చిత్రాన్ని విడుదల చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తున్నందున, బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్‌లతో ముందుకు రానున్నారు. ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సీక్వెల్‌లో డబుల్ యాక్షన్, డబుల్ మాస్, డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారెంటీ. సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్న ఈ సినిమా కోసం రామ్ పోతినేని స్టైలిష్ మేకోవర్ అయ్యారు.



అశ్విన్ బాబు హీరోగా గంగా ఎంటర్టైన్మెంట్స్ మహేశ్వర్ రెడ్డి మూలి నిర్మాణంలో తెరకెక్కుతున్న చిత్రం 'శివం భజే'. ఈ చిత్ర దర్శకుడు అప్సర్. ఇటీవల విడుదలైన టైటిల్ 'శివం భజే' అందరి దృష్టిని ఆకర్షించగా ఈరోజు చిత్రం నుండి హీరో అశ్విన్ బాబు ఫస్ట్ లుక్ విడుదల చేసారు. ఫస్ట్ లుక్ లో ఒంటి కాలి మీద నిలబడి ఒంటిచేత్తో మనిషిని ఎత్తేసి రౌద్ర రూపంలో అశ్విన్ కనపడుతున్నారు. అఘోరాలు, త్రిశూలాలు, చీకట్లో కాగడాలు, ఆ వెనక దేవుడి విగ్రహం చూస్తుంటే చిత్రంపై అంచనాలు పెరుగుతున్నాయి. బాలీవుడ్ నటుడు అర్బాజ్ ఖాన్, హైపర్ ఆది, సాయి ధీన, మురళీ శర్మ, బ్రహ్మాజీ, తులసి ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంలో దిగంగనా సూర్యవంశీ కథానాయికగా నటిస్తుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ''ఒక వైవిధ్యమైన కథతో మా సంస్థ గంగా ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణంలో అశ్విన్ బాబు హీరోగా తెరకెక్కుతున్న చిత్రం 'శివం భజే'. కొత్త కథ, కథనాలతో అప్సర్ దర్శకత్వంలో రూపొందుతున్న న్యూ ఏజ్ సినిమా ఇది. టైటిల్ కంటే ఫస్ట్ లుక్ కి అద్భుతమైన స్పందన లభిస్తుంది. అర్బాజ్ ఖాన్, సాయి ధీనా, హైపర్ ఆది, మురళీ శర్మ, బ్రహ్మాజీ, తులసి లాంటి నటులు మా చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించారు. దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్ 24 'బెస్ట్ సినిమాటోగ్రఫీ' అవార్డు గ్రహీత దాశరథి శివేంద్ర ఈ చిత్రంలో అదిరిపోయే విజువల్స్ అందించారు. ఇటీవల షూటింగ్ పూర్తవడంతో నిర్మాణాంతర కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. సాంకేతికంగా ఎక్కడా తగ్గకుండా వినూత్నంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా జూన్ లో విడుదల చేయడానికి సిద్ధమవుతున్నాం. చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తాం'' అని అన్నారు. దర్శకుడు అప్సర్ మాట్లాడుతూ, "మా 'శివం భజే' టైటిల్ కి మించిన స్పందన ఫస్ట్ లుక్ కి రావడం చాలా సంతోషంగా ఉంది. మా నటీ నటులు, సాంకేతిక నిపుణులు, మా నిర్మాత మహేశ్వర రెడ్డి గారి సహకారంతో అంచనాలకి మించి చిత్రం రూపొందింది. మా టీజర్, పాటలు విడుదల గురించి మరిన్ని వివరాలు త్వరలోనే తెలియజేస్తాం" అన్నారు.

# 'శివం భజే' ఫస్ట్ లుక్ విడుదల!!






# ఎర్ర కోకలో జాన్వీ సొగసు చూడతరమా!

అందాల జాన్వీ కపూర్ ప్రస్తుతం `మిస్టర్ అండ్ మిసెస్ మహి` ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రాజ్ కుమార్ రావు ఈ చిత్రంలో కథానాయకుడు. క్రికెట్ నేపథ్యంలో ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా ఇదని జాన్వీ ప్రచారం చేస్తోంది. ఇటీవల ఐపీఎల్ మ్యాచ్‌లు సహా వీలున్న ప్రతి వేదికపైనా జాన్వీకపూర్ తనదైన శైలిలో ప్రచారం చేస్తోంది. మహి (మహిమ తన పాత్ర పేరు) ప్రచారానికి స్పందన అద్భుతం. మరోవైపు మహి థీమ్డ్ డిజైనర్ డ్రెస్ లు కుర్రకారు హృదయాల్ని హత్తుకుంటున్నాయి. తాజాగా జాన్వీ కపూర్ ధరించిన డిజైనర్ శారీ యువతరంలో హాట్ టాపిక్ గా మారింది. ఎర్ర కోక.. బులుగు అంచు.. కాంబినేషన్ ఎరుపు రంగు డిజైనర్ రవికెలో జాన్వీ ఎంతో అందంగా ఉందంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. జాన్వీ మునుపటి కంటే సంథింగ్ స్పెషల్ గా ఉందంటూ పొగిడేస్తున్నారు ఫ్యాన్స్. తాజా ప్రచార వేదికపై జాన్వీ కపూర్ మాట్లాడుతూ.. ఎమ్ఎస్ ధోని నంబర్ 7 జెర్సీని ఎవరూ తీసుకోలేరని నొక్కి చెప్పింది. జాన్వీ కపూర్ రొమాంటిక్ స్పోర్ట్స్ డ్రామా `మిస్టర్ & మిసెస్ మహి` సినిమా ప్రమోషన్ల కోసం ధరించే తన దుస్తులపై ఆరో నంబర్ ని ముద్రించడం వెనక ప్రాముఖ్యతను వెల్లడించింది. ఈ నంబర్ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీతో మధురమైన అనుబంధాన్ని కలిగి ఉందని తెలిపింది. రాజ్‌కుమార్ రావు నటించిన చిత్రంలో మహిమ పాత్రను పోషిస్తున్న జాన్వీ ఇటీవల నంబర్ 6 ఉన్న దుస్తులను పదే పదే ధరించి ఈవెంట్లలో కనిపించింది. బార్బీ పింక్ స్లీవ్‌లెస్ క్రాప్ టాప్‌పై 6 నంబర్ రాసి ఉన్న టాప్ ని వారం క్రితమే ధరించింది. దీనికి బాటమ్ లో బ్లాక్ అండ్ వైట్ చారల స్కర్ట్ ను జతగా ధరించింది. మే 3న తన టాప్ ముందు భాగంలో `మహి 6` అని రాసి ఉన్న నీలిరంగు హాఫ్-స్లీవ్ క్రాప్ టాప్ ని ధరించగా, దానికి వెనుకవైపు `క్రికెట్ ఈజ్ లైఫ్ ఔర్ లైఫ్ ఈజ్ క్రికెట్` అని రాసి ఉంది. జాన్వీ ప్రచార దుస్తులపై నంబర్ 6 ఉండటం వెనుక కారణమేమిటో తెలుసుకోవాలనే ఉత్సుకత జనంలో పెరిగింది. ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో ఆస్క్ మి ఎనీథింగ్ సెషన్‌లో జాన్వీ దీనికి సమాధానం ఇచ్చింది. ``మహిమ జెర్సీ నంబర్ 6, .. ఆమె ఎంఎస్ ధోనీకి పెద్ద అభిమాని. నిజానికి ధోని జెర్సీ నంబర్ 7`` అని వివరించింది. సినిమాలో నా జెర్సీ నంబర్ ఏమిటో నిర్ణయించుకున్నప్పుడు దర్శకుడు శరణ్ శర్మ, మేమంతా ధోనీపై గౌరవంతో 7 నంబర్ ఆయనకు మాత్రమే చెందాలని.. అందుకే మరొక నంబర్ ని ఎంచుకోవాలని చివరిగా 6 నంబర్ ని ఎంపిక చేసుకున్నామని జాన్వీ తెలిపింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.